# తెహల్కా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం








హైదరాబాద్ , విజయవాడ | సంపుటి : 01 సంచిక : 87 | శనివారం , మే 02 , 2026 , | పేజీలు -8 | వెల : 2 /-


# హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్



### తాగునీటి సమస్య రాకుండా చూడాలి

### చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా

### ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగితే 15 రోజుల్లో నివేదికలు

### హీట్ వేవ్‌పై 20 విభాగాలతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,మే1 :**
రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2026లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ 15 వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని **మిగతాది 2లో...**

## జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

**న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు**

**ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు**

**ఫ్యూచర్‌సిటీలో ఇవ్వడానికి సిఎంఅంగీకారం**

**జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,మే1:**
అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
**మిగతాది 2లో...**



## భగ్గుమన్న కమర్షియల్

# సిలిండర్

### 19 కిలోల సిలిండర్‌పై రూ.993 పెంపు

### హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై తీవ్ర భారం

**న్యూఢిల్లీ,మే1:**
పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇందనం సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చమురు నౌకలను దిగ్బందించారు. ఈ క్రమంలో కొరత అనివార్యంగా మారింది. ఈ క్రమంలో ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే 19 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, **మిగతాది 2లో...**

## నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

**పదో తరగతి ఉత్తీర్ణులకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్**



**విజయవాడ,మే1:**
ఏపీలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. **మిగతాది 2లో...**

## నేర నియంత్రణలో ఆధునిక

# టెక్నాలజీ వినియోగం

**నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది**

**దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్**

**డ్రగ్స్ నియంతరణకు మరింత కఠన చర్యలు**

**డిజిపిగా సివి ఆనంద్ ప్రమాణస్వీకారం**

హైదరాబాద్,మే1 :
తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ **మిగతాది 2లో...**



## పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

**పోలీస్ అధికారులకు హైకోర్టు నోటీసులు**




**హైదరాబాద్,మే1:**
ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టుధిక్కరణ కింద డీజీపీ సీవీ ఆనంద్, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌కు హైకోర్టు నోటీసులు**మిగతాది 2లో...**

# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు



### ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్టానిక్రి పూర్వ వైభవం

### విద్యుత్ చార్జీలు పెంచలేదు..ఇకముందు పెంచబోం

### కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 'పేదల సేవ'లో సిఎం బాబు

**విజయవాడ,మే1:** రాష్టాభ్రివృద్ధి కోసం రాత్రిపగలు కష్టపడుతున్నామని, పేదల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి.. కష్టాన్ని మరిచిపోతున్నట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్టాన్ని పునర్నిర్మిస్తామని, ఏపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. **మిగతాది 2లో...**



## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

**ఆగివున్న లారీని వేగంగా ఢీకొన్న కారు**

**ఆరుగురు అక్కడిక్కడే మృతి.**

**.మరొకరి పరిస్థితి విషయం**

**మృతులంతా యాదగిరిగుట్టు వెళ్లి వస్తుండగా ప్రమాదం**

హైదరాబాద్,మే1:
శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. **2లో...**

# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం



**సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది**

**120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు**

**మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే**

**మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,మే1 :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయిల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక **మిగతాది 2లో...**

శనివారం,
మే 02, 2026

జాతీయ తెలుగు దినపత్రిక
తెహల్కా
ప్రతి వార్త సంచలనం



# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

(మొదటి పేజి తరువాయి)

సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్ధత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం



ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

(మొదటి పేజి తరువాయి)

బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సీవీ ఆనంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చడం కోసం పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ పోలీస్‌గా గుర్తింపు పొందిందని.. బ్రాండ్ ఇమేజ్ సాధించిందని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలు కాపాడటంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సూచించారు. కేసుల దర్యాప్తులో టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డీజీపీ తెలిపారు. గతంలో కంటే ఇప్పుడు నేరాల్లో మార్పులు వచ్చాయని, ప్రస్తుతం సైబర్ నేరాలు భారీగా పెరిగాయన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయడంలో జిల్లా ఎస్పీల పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ సమస్య ఇప్పుడు సమాజంలో విస్తరించిందని.. దాన్ని అరికట్టడం కోసం ఈగిల్, నార్కోటిక్స్ సెల్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు టాప్ ప్రయారిటీ ఇస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేయబోతున్నట్లు సీవీ ఆనంద్ ప్రకటించారు. మహిళల సేఫ్టీ, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలు వ్యవస్థీకృత నేరాలుగా మారాయని.. వీటిపై ప్రత్యేక దృష్టి పెడతామని డీజీపీ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే ప్రమాదాలపై కూడా పోలీసు శాఖ మరింత దృష్టి సారిస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖలో పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నక్సలైట్ల నిర్మూలన కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్, సరైన విధంగా పోలీస్ శాఖలో వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని.. రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్‌లో మార్పులు తీసుకొస్తామని డీజీపీ తెలిపారు. పోలీస్ శాఖలో అధికారులు.. సంప్రదాయాలు, మర్యాదలు మరచిపోతున్నారని సీవీ ఆనంద్ అన్నారు. వాటిని గుర్తు చేసి, అధికారులు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేర దర్యాప్తులో సీసీ కెమెరాలపై మాత్రమే ఆధారపడటం సరికాదని.. సీన్ ఆఫ్ అఫెన్స్‌లో దొరికిన ఆధారాలతోనే కేసులను ఛేదించే పాత పద్ధతులను మళ్లీ తీసుకొస్తామని స్పష్టం చేశారు. గోవధపై పోలీసులే చర్యలు తీసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులు రోడ్లపైకి రావొద్దని సీవీ ఆనంద్ హెచ్చరించారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

---------------

# హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

(మొదటి పేజి తరువాయి)

, ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై 20 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ –2026 ను రూపొందించాయని ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ఎ÷–లాన్ –2026ను మంత్రిగారు విడుదల చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ 45 రోజుల్లో రాష్ట్రంలో గ్రామీణ పట్టణప్రాంతాల్లో ఎక్కడకూడా త్రాగునీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని రోజుకు 14 గంటలు ఫిల్లింగ్ చేసి 15వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్నిశాఖలు ముఖ్యంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ ,హెల్త్ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అధికారులను ఆదేశించారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నల్గొండ మంచిర్యాల సూర్యాపేట పెద్దపల్లి జగిత్యాల ఖమ్మం వరంగల్ కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఆడుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారని అందువల్ల ఆయా ప్రాంతాలలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ , రెవెన్యూ విభాగాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ‚÷ర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

(మొదటి పేజి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు.హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసు కున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాల కు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

(మొదటి పేజి తరువాయి)

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు వంటి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.993 పెంచింది. ఈ పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ రేటు రూ.3,315కు చేరింది. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.3,071కి చేరుకుంది. ఢిల్లీలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర గతంలో రూ. 2,078.50 ఉండేది. అదేవిధంగా, ముంబైలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.2,031 నుంచి రూ. 3,024కు పెరిగింది. ఇక 5 కిలోల సిలిండర్ ధర రూ.914.50కి పెరిగింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను మూడుసార్లు పెంచింది కేంద్రం. మొదట మార్చిలో రూ.144 పెరగగా, ఏప్రిల్ 1న దాదాపు రూ.200 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా ఇబ్బందులు, పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు వంటి అంశాలు ఈ పెంపునకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగినా.. గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో సాధారణ ప్రజలకు కొంత ఊరట లభించింది. గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు కూడా యథాతథంగా ఉన్నాయి. మరోవైపు, విమానయాన రంగానికి పెద్ద ఊరటనిస్తూ దేశీయ విమానయాన సంస్థలకు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల్లోనూ కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

(మొదటి పేజి తరువాయి)

లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయి, నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీసారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు. మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరంతా యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

# పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

(మొదటి పేజి తరువాయి)

ఇచ్చింది. పెండింగ్ చలాన్‌లు ఉంటే వాహనాలు సీజ్ చేయొద్దని ఈ ఏడాది జనవరి 20న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఏప్రిల్ 9న మల్లికార్జున అనే వ్యక్తి బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించారని ఆరోపిస్తూ కోర్టుధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హోంశాఖ సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్‌లను ప్రతివాదులుగా పిటిషనర్ చేర్చారు. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విజయ్ గోపాల్.. హైకోర్టు ఉత్తర్వులను పోలీసులు అమలు చేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాహనం ఆర్సీ బుక్‌ను చూపించినా ట్రాఫిక్ పోలీసులు అంగీకరించడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 19కి హైకోర్టు వాయిదా వేసింది.

# నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

(మొదటి పేజి తరువాయి)

గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు.

ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం మేర మెరుగుపడిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని కొనియాడారు. మెగా పేరెంట్–టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు.

ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పవన్ పేర్కొన్నారు. గత ఏడాది 72.8 శాతంగా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 78.39 శాతానికి పెరగడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ విజయం వెనుక అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు

(మొదటి పేజి తరువాయి)

పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు.. బాధ్యతగా భావిస్తున్నామని చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. కార్మికుల కోసం లేబర్ అడ్డా నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్ అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. పని ఉంటే పనికెళ్తారు.. లేని రోజు లేబర్ అడ్డాల్లో నైపుణ్యం పెంచుకుంటారు. తొలి దశలో లేబర్ అడ్డాలు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ప్రస్తుతం మళ్లీ వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. 2027లో గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేస్తాం. ఆ తర్వాత కృష్ణా నదికి అనుసంధానిస్తాం. డిసెంబర్ నాటికి బందర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్–మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోంది. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఇప్పటి వరకు పెంచలేదు. ఎన్నికలయ్యే వరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం విధించిన ట్రూఅప్ ఛార్జీలను ట్రూడౌన్ చేశాం. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. ఇకపై ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలనే అడుగుతా. ఎమ్మెల్యే పనితీరు సరిగా లేకుంటే.. వారికి ఇంకొక ఛాన్స్ ఉండదు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. శ్రీసిటీ, తిరుపతి, అమరావతిలో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యం. నేర ప్రవృత్తి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారు. వైకాపా అధినేతకు మానసిక సమస్య ఉంది. ఒకసారి అవకాశమిస్తే అందర్నీ మోసం, నాశనం చేశారు. ప్రజావేదికను నిర్మిస్తే.. రెండు గంటల్లో కూల్చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. అమరావతిని శ్మశానం అని ప్రచారం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే.. రైతులు బంగారం పండించేవారు. నీటి ఎద్దడి ఉండేది కాదు. గొడ్డలి పార్టీకి మద్దతిచ్చేవారు ఒకసారి ఆలోచించుకోండి. బాబాయిని హత్య చేసి గుండెపోటు అన్నారు. మరుసటి రోజు నా చేతిలో కత్తి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని 'సాక్షి'లో రాశారు. విపక్షంలో ఉండేది వైకాపా కాదు.. గొడ్డలి పార్టీ అని చంద్రబాబు అన్నారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ కాదని.. కోడికత్తి, గొడ్డలి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. జగన్‌కు మానసిక సమస్య ఉందని సెటైర్లు గుప్పించారు. ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని.. అలా చేయడమే ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఆయన మానసిక పరిస్థితి అందరినీ మోసం చేయడమేనని.. ఆ తర్వాత మాట మార్చడమే పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు.

జాతీయ తెలుగు దినపత్రిక
తెహెల్కా
ప్రతి వార్త సంచలనం

శనివారం,
మే 02, 2026



## అర్హులైన జర్నలిస్టులందరికీ హైదరాబాద్‌లో ఇళ్ల స్థలాలు కేటాయింపు: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్:** అర్హులైన జర్నలిస్టులందరికీ హైదరాబాద్‌లో ఇళ్ల స్థలాలు కేటాయించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈరోజు హైదరాబాద్ లోని అన్నీ హౌసింగ్ సొసైటీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న మంత్రి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖలతో చర్చలు జరిపి త్వరలో స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో హౌసింగ్ సొసైటీల ప్రతినిధులు తమ సమస్యలు, అభ్యర్థనలు మంత్రికి వివరించారు. వాటిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, జర్నలిస్టుల అందరూ ఒకే మాట మీదకు రావడం శుభపరిణామ అన్నారు. అన్నీ అంశాలను పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డి తో పాటు హౌసింగ్ సొసైటీల పాల్గొన్నారు.

## గిరిప్రదక్షిణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయి లయ్య.





**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** వైకుంఠ ద్వారం వద్ద నూతనంగా స్వామి వారిపాదాల ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు చేసి తెలంగాణ ప్రసిద్ధపుణ్యక్షేత్రమైన పంచనార సింహుని యాదగిరిగుట్ట కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణలో తెలంగాణ ప్రభుత్వవిప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నా రు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మ న క్షత్రం స్వాతి సంద ర్భంగా వైకుంఠ ద్వారం వద్ద నూతనంగా ప్రతిష్ఠిం పజేసిన స్వామివారి పాదాలకు ప్ర త్యేక పూజలు నిర్వహించిన ఆలే రుఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఆలయ సిబ్బంది,అధికారులు,స్థానికులు వేలాది మంది భక్తులుతో సామూ హిక గిరి ప్రదక్షిణ చేపట్టారు.గిరి ప్రదక్షిణ అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ ల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ఆలయ అర్చకులు ఆ లయ సంప్రదాయం ప్రకారం స్వాగ తం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేసారు.

## ఇందిరానగర్ లో ప్రమాదకరంగా ఉన్న చెట్టును తీసేయించిన కౌన్సి లర్ జాలిగం విఘ్నేష్.



**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్** 22వ వార్డు పరిధిలోని ఇందిరా నగర్లో కురాం సంజీవ ఇంటి వద్ద ఉన్న వేప చెట్టు మొత్తం ప్రమాదక రంగా మారి ఇంటిపైన పడిపోయే లా అయ్యిందని కౌన్సిలర్ దృష్టికి తీసుకురాగా,వెంటనే స్పందించిన కౌన్సిలర్ అటవీ శాఖ జిల్లా అధికా రికి లేఖ రాసిఅక్కడ ఉన్న తీవ్రత ను తెలియజేసి అధికారుల నుండి అనుమతులు తీసుకుని ఈరోజు ఆ చెట్టును తొలగించడం జరిగింది. ఆ పని పట్ల స్థానికులు కౌన్సిలర్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భుషపాక మనీ ష్,కురాం కేతన్,శివ తేజ,బర్రె ప్ర సాద్,శరత్‌లు పాల్గొ న్నారు.

## తుక్కుగూడలో కీర్తన గోల్డ్ లోన్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

**- గ్రామీణ ప్రాంతాలకు వేగవంతమైన బంగారం రుణ సేవలు -- ఉపాధి అవకాశాలపై ఆశలు**




**తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే 1 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** తుక్కుగూడలో కీర్తన గోల్డ్ లోన్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన శాఖ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్,మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ,ఈ బ్యాంక్ ప్రజలకు ఒక సువర్ణ అవకాశమని తెలిపారు.స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడుతున్నందున యువత దీనిని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంగ రెడ్డి,వార్డ్ సభ్యులు ఏనుగుల కర్ణాకర్,ఖాజా మియా పాల్గొన్నారు.బ్యాంక్ మేనేజర్ శివ కుమార్ మరియు సిబ్బంది కూడా హాజరయ్యారు.బ్రాంచ్ మేనేజర్ శివకుమార్ మాట్లాడు తూ, గ్రామీణ-పట్టణ భేదం లేకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో శాఖలను విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు బంగారం పై త్వరితగతిన రుణాలు అందించడమే లక్ష్యమన్నారు.ఈ శాఖలో బంగారం పై 85 పైసల వడ్డీతో రుణాలు అందిస్తున్నామని చెప్పారు.అలాగే త్వరలోనే హోమ్ లోన్స్,బిజినెస్ లోన్స్ సేవలను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## మె డే సందర్భం జెండా ఎగరవే సిన ఆటో కార్మికులు.



**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** మె డే సందర్భంగా చత్రపతి ఆటో యూనియన్ అధ్యక్షులు మట్ట కుమార్ ఆధ్వర్యంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎండి ఇమ్రాన్ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బోయ పద్మయ,కార్యదర్శి ములు గు నాగరాజు,గోరుగంటి గణేష్,కొం డాపురం నరసింహ,మామిడి ప్రతాపరెడ్డి,అల్లంపెల్లి కృష్ణ రమేష్, దుర్గ ప్రసాద్,అశోక్ రెడ్డి,మట్ట భూపాల్ బాల్ రెడ్డి ఆటో యూనియన్ స భ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే చర్యలు మానుకోవాలి. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి..






**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే చర్యలను మాను కోని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి యధావిధిగా పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం141వ మేడే సందర్భం గా భువనగిరి పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీక గా నిలిచిన మే డే ప్రాధాన్యతను వివరించారు.కార్మికులు సాధించి న హక్కులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొ న్నారు. 8 గంటల పని విధానం, సముచిత వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అమలు చే స్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ను ఖండిస్తూ,కార్మికుల సంక్షేమా నికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ విధానాల వల్ల కార్మికుల భవిష్యత్తు సంక్షోభంలో పడుతోం దని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులు పస్తు వుల అభిలాష్,సిపిఐపట్టణ కార్య దర్శి పుట్ట రమేష్,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబో యిన వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు జిల్లా కమిటీ సభ్యులు ముంతాజ్ బేగం,బాగుల వసంత పిన్నం జగ న్,స్వామి,లక్ష్మి,నిర్మల,కొండల్,తి రుమలేష్,జహంగీర్,రవి,కృష్ణ,నర సింహ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భూనీళా గోదా సమేత చెన్నకేశవ స్వామి వార్షిక తిరుకళ్యాణ మహోత్సవం.



**వలిగొండ తేహెల్కా న్యూస్:** అరూరు గ్రామంలో శ్రీ భూనీళా గో దా సమేత చెన్నకేశవ స్వామి వార్షి క తిరుకళ్యాణ మహోత్సవం వేద పండితులు చేత శ్రీమాన్ వేదాంత శేషాచార్యులు రాజసింహ చార్యు లు వేదాంత కృష్ణమాచార్యులు మంగళ శాసనములతో స్వామి వారి కల్యాణము



అంగరంగ వైభ వంగా కనుల పండుగగా వేలాది భక్తుల వివిధ గ్రామాల ప్రజల అర్శ దనాల మధ్య స్వామివారి తిరు కళ్యాణం గ్రామ ప్రముఖులు పెద్ద లు ప్రజల సమక్షం లోఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామి వారి ఆశీర్వచ న తీర్థప్రసాదాలు నివేదన అన్న దానం కార్యక్రమం గ్రామ సర్పంచ్ సుఖం ముత్యాలు ఉపసర్పంచ్ గొడెడి సత్యం యాదవ్ వార్డ్ మెం బర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు ప్రముఖులు పెద్ద ఎత్తున స్వామివారి కల్యాణానికి పాత్రులు అయ్యారు.

## వెంకటగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దివ్య కళ్యాణ మహోత్సవంలో పా ల్గొన్న ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మె ల్యే బీర్ల అయిలయ్య





**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** తుర్కపల్లిమండలం వెంకటాపురం గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభ వంగా కొనసాగుతున్నాయి.

ఈబ్రహ్మోత్సవాలలో రాష్ట్ర ప్రభు త్వవిప్,ఆలేరుఎమ్మె ల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శ్రీ స్వామివారి దివ్యకళ్యాణమహో త్సవంలో బీర్ల అయిలయ్య పాల్గొ ని స్వామి,అమ్మవార్లనుదర్శించు కుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రో చ్చారణల మధ్య సంప్రదాయబ ద్ధంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.

కళ్యాణ మహోత్సవంలో భాగం గావిశేష అలంకరణ తో స్వామి, అమ్మవార్లను అలంకరించి,పుణ్య వాహచనం,వ్రతాలు,కన్యాదనం మంగళసూత్రధారణ, తళంబ్రాలు వంటి పావన మైన తంతువులు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే భక్తి భావంతో పాల్గొని ప్రత్యేక హారతులు సమర్పించారు.బీర్ల అయిలయ్య మాట్లాడ ుతూ... శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కృ పతో ప్రజలందరూ సుఖసం తోషా లతో ఉండాల ని ఆకాంక్షిం చారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్ర మా లు సమాజంలో ఐక్యతను,సాంప్ర దాయాలను పరిరక్షించేలా దోహ దపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు,పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నా రు.



## శ్రమించే ప్రతి చేతికి వందనం,

**- సమాజ నిర్మాణంలో కార్మిక పాత్ర అమూల్యం.**



ఎల్బీనగర్,నాగోల్ మే 01,తేహేల్కాన్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

141వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఉడుతల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో, ఈరోజు సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్.ఏ డంగే భవన్ పై నిర్వహించడం జరిగింది., ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి చుక్కయ్య అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఆనాడు చికాగో నగరంలో 8:00 గంటల పని దినం కోసం కార్మికుల,శ్రమదోపిడికి వ్యతిరేకంగా కరకశమైన పెట్టుబడిదారుల దోపిడికి వెతిరేకంగాపోరాటం లొ,రక్తం చిందించిన కార్మికుల బలిదానమే,నేటి మేడే అని గుర్తు చేశారు. ప్రస్తుతం భారత దేశంలోశ్రమ దోపిడీ జరుగుతుందని. అన్ని రంగాల శ్రామికులకు, కష్టజీవులకు కర్షకులకు, కష్టానికి తగ్గ ఫలితం నేటికీ దక్కడం లేదని,నేటి ప్రభుత్వాలు నయ వంచనకు కార్మికులను గురి చేస్తున్నాయని అన్నారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కొడ్లను నల్లచటాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో వై.ఉషశ్రీ,పి. శివకుమార్,బి. సంజీవ్ కుమార్,సి.హెచ్. ఈశ్వర్, పరిపూర్ణ చారి,జి.ఆనందు, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామాయణ మహా యజ్ఞ కార్యక్రమము లో పాల్గొన్న శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జియర్ స్వామి



**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 1.**

శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము లో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించేటటువంటి శ్రీ గరుడ, హనుమద్ మూర్తి స్థాపన ప్రయుక్త పాంచాంహ్నిక అష్ట కుండాత్మక శ్రీ రామాయణ మహా యజ్ఞ కార్యక్రమము లో భాగంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జియర్ స్వామి వారు ఏప్రిల్ 30 నన రాత్రి రామాలయం దర్శనం శేసుకొని ప్రవచనం చేసి మే 1 చివరి రోజు వారి కరకమలములచే మహా పూర్ణాహుతి , శ్రీ గరుడ హనుమద్ మూర్తుల మహా కుంభాభిషేకం, శ్రీ సీతారాముల శాంతి కళ్యాణం మరియు పట్టాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు, మాజీ చైర్మన్ శ్రీనివాసరావు (తులసి రావు) దంపతుల తో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు దంపతులు.

## తెలంగాణ ఉద్యమ నేత గంధం రాములుకు ప్రభుత్వం చే శ్రమశక్తి అవార్డు ప్రధానం...

**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 1**



తెలంగాణ ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల, కార్మికుల ఉద్యోగుల కార్మికుల సంక్షేమం కోసం, నిరుద్యోగులకు ఉచిత జాబ్ మేళాలు పెట్టి అందరికి సేవ చేస్తున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఉద్యమ నేత గంధం రాములుకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డును అందజేసి సత్కరించింది. ఈ అవార్డు రవీంద్రభారతిలో జరిగిన మే డే ఉత్సవాల సందర్భంగా రాములుకి శ్రమశక్తి అవార్డును రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, మైనింగ్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వి వెంకటస్వామి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కనీస వేతఇనాల మండలి బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐఏఎస్ దాసరి హరిచందన, కమిషనర్ ప్రమీల ప్రైవేటు ఉద్యోగుల సంఘం నాయకులు గ్యార శ్రీనివాస్, కలకోటి సత్యనారాయణ, చంద్రశేఖర్, రవికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ 14వ వేదాంత సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం





మంత్రాలయం తెహెల్కా న్యూస్ :మంత్రాలయం లమహోత్సవం సందర్భంగా విశేష కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పూర్ణబోధ మండపంలో శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ బ్రహ్మకరార్చిత శ్రీ మూలరామదేవర పూజను ఘనంఘా నిర్వహించి, అనంతరం శ్రీ షోడశబాహు నరసింహ దేవర పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా భక్తులు, శిష్యులు మరియు మంత్రాలయం గ్రామ ప్రజలు కలిసి శ్రీ మఠంలో స్వామీజీ వారికి హృదయపూర్వక సత్కారాలు సమర్పించారు. భక్తి, కృతజ్ఞతలకు సూచికగా శ్రీమఠం సిబ్బంది నాణేలతో తులాభార సేవను నిర్వహించారు.శ్రీమఠం మేనేజర్ ఎస్.కే. శ్రీనివాసరావు రచించిన శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ వారి దర్శనాలు మరియు సాధనలు (2013--2026)' అనే గ్రంథాన్ని శ్రీమఠం పీఠా ధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో భక్తులు, శ్రీమఠం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వ్యాపార రాజకీయ పార్టీల యుగం పోయి ప్రజల పార్టీల యుగం రానుంది

- టి ఆర్ పి వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న
- పెద్ద సంఖ్యలో టి ఆర్ పి లో చేరిన మాజీ మావోయిస్టులు
- అడవి బిడ్డల అండతో రాజ్యాధికారం దిశగా టి ఆర్ పి
- మల్లన్న ప్రసంగంతో ఆధిపత్య రాజకీయ పార్టీల్లో ఆందోళన
- టి ఆర్ పి రాష్ట్ర అధ్యక్షురాలుగా పటేల్ వనజ
- తెలంగాణ రాజ్యాధికార పార్టీలో సంచలన రాజకీయ పరిణామం
- అడవి బిడ్డల అండతో రాజ్యాధికారం దిశగా మాజీ మావోయిస్టుల భారీ చేరికలు





హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగేలా సరికొత్త సమీకరణాలు ప్రారంభమయ్యాయి. అణిచివేతకు గురైన వర్గాల గొంతుకగా ముందుకు వస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ లోకి మాజీ మావోయిస్టులు భారీగా చేరడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తీన్మార్ మల్లన్న అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో పీపుల్స్ వార్ మాజీ నాయకురాలు పటేల్ వనజక్క ఆధ్వర్యంలో మాజీ మావోయిస్టులు, ఇతర సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో చేరారు. అంతకుముందు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్న నాయకులు ఘనంగా నివాళులు అర్పి ంచారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజాస్వా మ్య మార్గంలో తమ పోరాటాన్ని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశా రు. అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ చేరుకుని సదస్సు నిర్వహించారు. మాజీ మావోయిస్టు దళ కమాండర్ పటేల్ వనజక్క అధ్యక్షతన వంద లాది మంది అడవి బిడ్డలు, ఉద్యమకారులు, అనుబంధ సంఘా ల నాయకులు పాల్గొన్నారు. అనంతరం టీఆర్‌పీ అధినేత, ఎమ్మె ల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.

**మల్లన్న ప్రసంగం – ఆధిపత్య పార్టీలపై తీవ్ర విమర్శలు**

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు నక్సలైట్లను, వారి సిద్ధాంతాలను వాడుకొని వదిలేశారని తీవ్రంగా విమర్శించారు. గతంలో రాజకీయ పార్టీలు అవసరాల కోసం మాత్రమే ఉద్యమకారులను ఉపయోగించుకున్నాయి కానీ వారికి అసెంబ్లీ వేదిక ఇవ్వలేదని అన్నారు. వనజక్క వంటి నాయకురాలు మన పార్టీలోకి రావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఆమె పోరాట జీవితం ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. అడవిలో మీరు సాధించాలనుకున్న లక్ష్యాలను ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా సాధిద్దామని పిలుపుని చ్చారు. ఇది వ్యాపార పార్టీల యుగం కాదని ప్రజల పార్టీ రాజ్యా ధికారానికి రావాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.

**టి ఆర్ పి రాజకీయ కీలక నిర్ణయాలు**

టీఆర్‌పీ ఈ సందర్భంగా తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణను స్పష్టంగా వెల్లడించింది మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని పార్టీతో పాటు అధికారంలో 50 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేస్తామని తెలిపారు. మాజీ మావోయిస్టుల సలహాలు, ఆమోదంతోనే పార్టీ మేనిఫెస్టోకు తుది రూపం ఇస్తామని తెలిపారు. ప్రజలను చైతన్యం చేయడం కోసం జూన్ రెండు నుండి రాష్ట్రవ్యాప్త పాదయాత్ర ప్రారంభిస్తామని, భువనగిరిలో వేలాది మంది మాజీ నక్సలైట్లతో మహా గర్జన సభ నిర్వహిస్తామని మల్లన్న తెలిపారు.

**మాజీ మావోయిస్టుల భావోద్వేగ వ్యాఖ్యలు**

పార్టీలో చేరిన మాజీ మావోయిస్టు నాయకులు పటేల్ వనజక్క మాట్లాడుతూ ఏండ్ల తరబడి మేము అడవుల్లో జీవిస్తూ, పీడిత వర్గాల కోసం పోరాటం చేశాం. కానీ మా లక్ష్యాలు పూర్తిగా నెరవేరలేదని, ఇప్పుడు మల్లన్న మమ్మల్ని ప్రజాస్వామ్య మార్గంలోకి తీసుకువస్తూ, అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులుగా నిలబెడతామని హామీ ఇచ్చారని అన్నారు. మేము అనుకున్న మార్పులను చట్టాల రూపంలో తీసుకురావడానికి ఇది ఒక చివరి అవకాశమని భావించి టీఆర్‌పీలో చేరుతున్నామని తెలిపారు. మా భావజాలం కలిగిన వేలాది మంది త్వరలోనే భారీగా పార్టీలో చేరతారని తెలిపారు. వేల సంవత్సరాల నుండి అణచివేయబడిన ఈ దేశ శ్రమజీవులు, ఉత్పత్తి కులాల వారు మెజార్టీ బహుజన వర్గాల విముక్తి కోసం సర్దార్ సర్వాయి పాపన్న, ఛత్రపతి శివాజీ, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు ఎంతో మంది మహనీయులు త్యాగపూరిత ఉద్యమాలు చేశారని, స్వాతంత్రం వచ్చి 80 ఏండ్లు కావస్తున్నా నేటికి మెజార్టీ ప్రజలైన బహుజనులకు మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారినాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన తీవ్ర అణచివేతకు వ్యతిరేకంగా నాలాంటి ఎంతోమంది ఉద్యమకారులు అమరులయ్యారని, ఆ అమరుల ఆశయ సాధనకు టి ఆర్ పి పార్టీలో చేరి పని చేస్తానని అన్నారు. ఈ చేరికలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయనున్నాయి. ముఖ్యంగా పీడిత వర్గాలు, అడవి ప్రాంతాల ప్రజలు, ఉద్యమకారుల మధ్య టీఆర్‌పీకి కొత్త జవసత్వాలను అందించే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ అసెంబ్లీలో పీడిత వర్గాల గొంతు వినిపించాలంటే అది టి ఆర్ పి ద్వారానే సాధ్యమని మల్లన్న స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో రాజ్యాధికారం సాధించడం లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీల చేరిన వారిలో స్వర్ణక్క, అనసూర్య, గిరిగాని బిక్షపతి గౌడ్, న్యాయవాది జన్ను పద్మ, చిలువేరు రమ్య, తాడూరి మోహన్, ఐరబోయిన రాజు యాదవ్, ఉపేంద్ర, స్వరూప, బాబన్న, స్వామి, గాలీబు సన్నీ, సరిత, కృష్ణ, గణేష్, పుట్టి రవి, తక్కలపల్లి రవి, ఏపూరి సాయికృష్ణ, స్వర్ణక్క తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు వట్టే జానయ్య, బుర్ర మల్లేశం, నీరజ గౌడ్, మదన్ మోహనాచారి, ఎలబోయిన ఓదెలు, లింగం, మాదం రజనీకుమార్ యాదవ్, మార్క శ్రీనివాస్, గట్ల రాజన్న, వెంకటేష్ గౌడ్, ఐనవోలు మల్లికార్జున శాస్త్రి, పుట్ట రాజు మాదిగ, భద్రకాళి రమణ తదితరులు పాల్గొన్నారు

## వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో బుద్ధ పూర్ణిమ వేడుకలు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా బుద్ధుని ఆశయాలు ఆదర్శం.వాత్సల్య గ్రూప్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,

**- సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్.**

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్

బుద్ధ పూర్ణిమ సందర్భంగా వాత్స ల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పాలిటెక్నిక్,ఇంజనీరింగ్,ఫార్మసీ కళాశాలల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి,అహింస,మాన వత్వంమార్గాన్ని చూపినమహామా నవుడు గౌతమ బుద్ధుని బోధన లు నేటి సమాజానికి ఎంతో అవస రమని పేర్కొన్నారు.బుద్ధుడు చూ పిన దయ,కరుణ,సహనం,సమా నత్వ భావనలు ప్రతి మనిషి ఆచ రించాల్సిన గొప్ప జీవన సూత్రాల ని అన్నారు.బుద్ధపూర్ణిమ మనకు శాంతి,సత్యం ధర్మం మార్గంలో నడవాలని గుర్తుచేసేపవిత్ర దిన మని తెలిపారు. విద్యార్థులు బుద్ధుని ఆశ యాలను స్ఫూర్తిగా తీసుకొని జ్ఞానం,క్రమశిక్షణ,మాన వత్వంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూ షన్స్ పాలిటెక్నిక్,ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల సెక్రటరీ దరిప ల్లి



ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు సమా

జ నిర్మాణానికి శాశ్వత మార్గదర్శ కాలని అన్నారు. బుద్ధుడు చెప్పిన శాంతి,అహింస,సమానత్వం,మా నవసేవ వంటి విలువలు నేటి యువతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా ప్రతి ఒక్కరూ బుద్ధుని ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో శాంతి, సౌ భ్రాతృత్వం,మానవత్వం పెంపొం దించేందుకు కృషి చేయాలని కోరా రు.విద్యతో పాటు మంచి విలువ లు అలవర్చుకున్నప్పుడే విద్యార్థు లు ఉత్తమ పౌరులుగా ఎదుగుతా రని తెలిపారు.ఈ సందర్భంగా వాత్సల్య గ్రూప్ యాజమాన్యం అధ్యాపకులు,వి ద్యార్థులు,సిబ్బందికి బుద్ధ పూర్ణి మ శుభాకాంక్షలు తెలియజేశారు. జై భీమ్! జై బుద్ధం! అంటూ నినా దాలు చేశారు. వాత్సల్య ఇంజనీ రింగ్ కళాశాల

## ప్రభుత్వ సలహాదారునిగా హనుమంతరావు ను నియమించిన

**- సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు**

హైదరాబాద్ : మే 01;

తెలంగాణ ప్రభుత్వ ప్రభుత్వ సలహాదారుగా (బీసీ సంక్షేమం శాఖ) నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బీసీ వర్గానికి చెందిన వి. హనుమంతరావుని ప్రభుత్వ సలదారునిగా నియమించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు దడువై రాఘవేందర్,దడువై రాధాకృష్ణ, ఆకుల పాండురంగారావు,మంద సూర్యప్ర కాష్, ఏనుగుల మాణిక్ ప్రభు, మోర సంపత్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు అంబర్పేట్ లోని విహెచ్ నివాసంలో



ఆయనను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీసీ వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషికి, వారిఅనుభవానికి ఈ పదవి దక్కడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. హనుమంతరావు నియామకంతో బీసీ సంక్షేమ శాఖ మరింత పురోభివృద్ధిని సాధిస్తుందని అభిప్రాయపడ్డారు.
కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ అధిష్టాన వర్గం గుర్తించి పదవి ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీరామాయణ మహా యజ్ఞ మహోత్సవాల్లో పాల్గొన్న, ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాధవరం కృష్ణారావు

**తెహెల్కా కుత్బుల్లాపూర్ న్యూస్ మే 02:** కూకట్‌పల్లి లోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీ హనుమా, గరుడ మూర్తుల విగ్రహ స్థాపన ప్రయోక్తంగా నిర్వహిస్తున్న పాంచాహ్నిక అష్టకుండాత్మక శ్రీ రామాయణ మహా యజ్ఞ మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయం అంతటా పుష్పాలంకరణలు, వైదిక మంత్రోచ్చారణల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ మహాయజ్ఞ మహోత్సవాల్లో కూకట్‌పల్లి శాసనసభ్యులు శ్రీ మాధవరం కృష్ణారావు గారి ఆహ్వానం మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారిని కూకట్‌పల్లి బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు గారు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం



ఈటెల రాజేందర్ గారు శ్రీ సీతారామచంద్ర స్వామివారి దివ్య దర్శనం చేసి, ప్రతిష్ఠాపనకు సిద్ధంగా ఉన్న గరుడ మరియు హనుమాన్ విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ రామాయణ మహా యజ్ఞాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించే గొప్ప వేదికలని అన్నారు. ఇటువంటి మహోత్సవాలు హిందూ సంస్కృతి పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, స్థానిక ప్రముఖులు, రామభక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు భారీగా పాల్గొని మహాయజ్ఞ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# యస్.యస్.సి ఫలితాల్లో విజయ దుందుభి మోగించిన రామంతాపూర్ శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఏ.జి.యం. నూర్ మహమ్మద్ అలి .

**హైదరాబాద్ : మే 01:** పదవ తరగతి ఫలితాల్లో రామంతాపూర్ శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. ఈ బ్రాంచ్ కు చెందిన విద్యార్థి సంహిత 600 లో 587 మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, ఉమాసాత్విక 600 లో 586 మార్కులు, రితిక 600 లో 584 మార్కులు, సమావిత 600 లో 581 మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్టను మరింత పెంచారని, పాఠశాల విద్యార్థుల్లో 550 మార్కులకు పైగా 35 మంది, 500 మార్కులకు పైగా 88 మంది విద్యార్థులు సాధించడం గొప్ప



విశేషమని, విద్యార్థులు అనూషిత దీక్షతో, పట్టుదలతో, క్రమశిక్షణతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధన మరియు నిరంతర కృషి, తల్లిదండ్రుల సహకారం తో వల్లే విజయం సాధ్యమైందని జీన్ ఏ.జి.యం. నూర్ మహమ్మద్ అలీ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తమ హర్షాన్ని వ్యక్త పరుస్తూ విజయం సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి జోన్ ఆర్.ఐ. వెంకటేశ్, జోన్ ఎగ్జిక్యూటివ్ డీన్' పుల్లారావు, జోన్ కో-ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ కీర్తి కోన , డీన్ నాగరాజు, ఇంచార్జులు -(ఐ.పి.యల్; సి-బ్యాచ్) వెంకటేశ్ గుప్త , అరుణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# షహీద్ నందరాజ్ గౌడ్ 67వ జయంతి వేడుకలు

**- నందరాజ్ గౌడ్ స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు, బీజేపీనాయకులు**





**హైదరాబాద్; మే 01 తిలక్ నగర్ మాజీ కార్పొరేటర్,** ఐఎస్ఐ ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన దివంగత షహీద్ నందరాజ్ గౌడ్ 87వ జయంతి వేడుకలు శు క్రవారం బాగ్ అంబర్పేటలో గలఆయన స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిడా. ఎన్. గౌతంరావు ముఖ్య అతిథిగా హాజరై స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు లలితా నందరాజ్ గౌడ్, రోహిత్ నందరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలోపారిశుధ్య కార్మికులకు ఎండ నుండి రక్షించుకునేందుకు ఛత్రీలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్ రావు మాట్లాడుతూ ప్రతినిత్యం పారిశుద్ధ కార్మికుల కష్టాన్ని ఫలితమే మన రోడ్లు శుభ్రంగా ఉంటున్నాయని అదే విధంగా నరేంద్ర మోడీ పిలుపుమేరకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇ ఎస్ ధనంజయ , డాక్టర్ హరిచరణ్, డాక్టర్ పాండురంగయ్య ,, సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడలి అజయ్ కుమార్ , ఓబీసీ మోర్చా నాయకులు అర్చిని రమేష్ , డివిజన్ అధ్యక్షులు నాగరాజ్ చారి , మహిళా మోర్చా అధ్యక్షురాలు కనక లక్ష్మీ , వరలక్ష్మి ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా శ్రమను నమ్ముకున్న సామాన్యుడి పండుగలో పాల్గొన్న జనసేన నాయకులు: ప్రేమ కుమార్.

**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 1** శ్రమజీవుల కష్టానికి గౌరవం తెలిపే పవిత్ర దినమైన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా మోతీనగర్ లోని ఎస్బిఐ బిల్డింగ్ ఎదురుగా "ఈ- సేవ" కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమం జనసేన నాయకుడు దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జిహెచ్ఎంసి కార్మికులను సత్కరించారు, వారి సేవలను గుర్తిస్తూ చీరలు, పండ్లు పంపిణీ చేసి కార్మికుల పట్ల తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు, మరియు ప్రత్యేక అతిథులుగా డ్రైవ్ వ్యవస్థాపక ప్రధాన కార్య నిర్వాహకులు పర్చూరు వెంకటరావు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ వెంకట దాసు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, "దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర ఎంతో కీలకం. శ్రమజీవుల కష్టానికి గౌరవం ఇవ్వడం మన ప్రతి ఒక్కరి బాధ్యత. మే డే అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, కార్మికుల హక్కులు, గౌరవం, సమానత్వం కోసం పోరాటానికి గుర్తు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో




జనసేన పార్టీ నాయకులు కలిగినీడి ప్రసాద్, పోలెబోయిన శ్రీనివాస్, సుబ్బారావు, పడాల ప్రసాద్, శేషు కుమారి, సాయి ప్రియ, సాయి వాసవి, మండల కాళేశ్వరరావు, ఎనుముల రాంబాబు, చలమశెట్టి విశ్వేశ్వరరావు, పి.సైదులు, పి.కృష్ణ చౌదరి, కే సుదర్శన్ రెడ్డి, రావుల సీనయ్య చారి, కే రమణ చారి, పి. మోహన్ ముదిరాజ్, కే.మల్లేష్ గౌడ్, పాల్గొన్నారు.

# గేటెడ్ కమ్యూనిటీ

రోడ్డుకిరుపక్కలా పంటలతో ఏపుగా పెరిగిన పొలాలు నిండు గర్భిణిలా కళకళలాడుతున్నాయి. ఎండ పెళపెళలాడుతోంది. పొలాలలో మనుషుల సందడి లేదు, చకచకా పైరులోంచి వరినితీసే



యంత్రాల చప్పుడు తప్ప. యంత్రం.. కోసిన పనల నుంచి వడ్లు లోపల వేసుకుని, గడ్డిని పొలంలో వదిలేస్తోంది.. స్వార్థంతో పనిచేసే రాజకీయనాయకుడిలా. పోగేసిన ధాన్యం యంత్రంలోంచి ట్రక్‌ద్వారా గట్టు మీదికి వస్తోంది. గట్టు మీద జత మనుషులు ధాన్యాన్ని కాళ్లతో, చేతులతో ఎడంగా పరుస్తూ తడియారబెడుతున్నారు. బాగా ఎండిన ధాన్యాన్ని గోనెసంచిలోకి ఎత్తి మూటలు కడుతున్నారు. "పురుషోత్తం బావా! నిన్ను చూస్తే నాకు తెలియకుండానే అసూయ పుట్టుకొస్తోంది" అంటూ పొలం గట్టుమీద పొడవాటి చేతికర్ర గెడ్డానికి ఆనించుకుని నిలబడ్డ కృష్ణమూర్తి చెప్పాడు.

మధ్యమధ్యలో పనిచేస్తున్న వాళ్లని పశువుల్ని అదిలించినట్లు అదిలిస్తున్నాడు. "నా దగ్గర అంత యవ్వారం ఏముంది బావా?" "మేమంతా మిషన్లు పెట్టి వ్యవసాయం చేస్తూంటే, నువ్వు మనుషులతోనే చేస్తావు" "ఒకరోజులో మనుషులు చేసే పని మిషన్ గంటల్లో చేస్తుంది. యంత్రం కిరాయి ఒకరి జేబులోకే వెళ్తుంది. నలుగురు మనుషులు కష్టం చేస్తే వచ్చే కూలీపైసలు నాలుగు కుటుంబాల కడుపు నింపుతాయి. ఎద్దులుగా మారాల్సిన గిత్తలు.. అచ్చోసిన ఆబోతులు అయిపోతున్నట్లు, పొలం పనులు మర్చిపోతే జనం యంత్రాలు అయిపోతారనే భయంగా ఉంది బావా! ఏదైనా మీరు కాలంతో నడుస్తున్నవాళ్లు, నేను వెనుకబడ్డ సత్తెకాలం మనిషిని" పురుషోత్తం మధ్యతరగతి రైతు. చదువుకున్నవాడు. ఊర్లో ఇంకా చదువుకున్న వాళ్లున్నా.. కాగితం చదవాలన్నా, రాయాలన్నా పురుషోత్తమే కావాలి. కారణం.. మనిషి నిదానస్తుడు. నమ్మకస్తుడు. చెప్పింది వింటాడు, చెప్పినట్లు చేస్తాడు. తలలో నాలుకలాంటి వాడు. ఊరు-వాడ సమస్య ఏదైనా పురుషోత్తం పరిష్కారం చెప్పవలసిందే. "అవును బావా! ఎమ్మెల్యే గారిని కలిశారుగా, మన ఊరిలో రోడ్లు ఎప్పుడు వేస్తారని చెప్పారు. జనం బాగా ఇబ్బంది పడుతున్నారు" "రోడ్డు పడుతుందనే అంటారు. ఎన్ని ఎలక్షన్లు చూడలేదూ! రోడ్లు పడేదాకా పనులు ఆగుతాయా?".. అప్పుడే అటుగా సైకిలు మీద వెళ్తున్న మరిడయ్య పురుషోత్తాన్ని చూసి ఆగాడు. సైకిలు పక్కగా ఆపుకొని పొలం వైపు వచ్చాడు. "పురుసోత్తం బాబూ! నేను, మా ఇంటిది రేతిరంత మీరు సేసిన సాయం తలుసుకుంటూనే ఉన్నాం. అమ్మాయి కడుపులో బిడ్డ అడ్డం తిరిగింది. ఆలస్యమైతే తల్లి, బిడ్డ దక్కేది కాదన్నారు డాట్టరుగారు. మీ దయ.." అంటూ కాళ్ల మీద పడబోయాడు.

"చూడు మరిడయ్యా! భగవంతుడి దయ. నా దగ్గర కారున్నదీ, గుమ్మం ముందు కవరేసుకుని పెట్టుకుందుకు కాదు. అవసరానికి పనికి రావాలి. ఈరోజు నీకు పయోగపడింది. అంతేకాదు.. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారంటే సంతోషమేగా!" అంటూ మరిడయ్యను వారించాడు. "వత్తాను బాబూ! పిల్లకి పత్తెం బువ్వ పట్టుకెలుతున్నా" అంటూ వెళ్లిపోయాడు మరిడయ్య. "చూశావా బావా! ఇప్పుడైనా అర్థమైందా? నువ్వంటే ఎందుకు అసూయో? నీలాగా చేద్దామనుకుంటే నా వల్ల కావటంలేదు" అన్నాడు కృష్ణమూర్తి. "అదేంలేదు బావా! అవసరమైతే నువ్వు ఇంతకంటే ఎక్కువ చేస్తావు. చేసావు కూడా! మీ చెల్లాయి, నేను వచ్చేవారం సిటీకి వెళ్తున్నాం. నేను వచ్చేదాకా నువ్వే చూసుకోవాలి. నీకు తెలుసుగా, శివ కోటిన్నర పెట్టి ఇల్లు కొన్నాడు. గృహప్రవేశానికి వెళ్లాం. మొత్తం ఇల్లంతా పూర్తయిన తర్వాత మళ్లీ చూడలేదు. రమ్మని ఒకటే గోల!" "కోటిన్నరే...?" ఆశ్చర్యపోయాడు కృష్ణమూర్తి. "రేటు వింటే మనకి చుక్కలు కనిపిస్తున్నాయి. బ్యాంకు అప్పు నెలనెలా వాయిదాలు కట్టినప్పుడు వాడు చుక్కలు చూస్తాడు" "మరీ కోతలు పని.." "అందుకేగా పది మందిని ఎక్కువ పెట్టుకుని మరీ పూర్తి చేస్తున్నాను. నేను వెళ్లేలోపు ధాన్యం నూర్పు పూర్తి చేసి, ఒబ్బిడి చేసేస్తా. షావుకారుతో రేటు మాట్లాడి పెట్టాను. మాల్ కాటాకి ఎత్తడమే! ఆ పని నువ్వు చూసుకోవాలి" "ఓస్! అదేముందిలే. అలవాటైన పనేగా, చిటికెలో చేస్తా. నాకో అనుమానం.."ఆగిపోయిన కృష్ణమూర్తి వైపు చెప్పమన్నట్లు చూశాడు పురుషోత్తం."్ల పోసి కొనే అంత ఆ ఇంట్లో ఏముంటుందా!? అని""గేటెడ్ కమ్యూనిటీట.." "అంటే.." "అందులోనే మంగలి షాపు, మందుల షాపు, సూపర్ మార్కెట్ ఉంటాయి. డాక్టర్ క్లినిక్, పిల్లల ఆటస్థలం, పెళ్లిళ్లు-పేరంటాలు చేసుకోవడానికి మండపం, స్నానాలకు చెరువంత స్విమ్మింగ్ పూల్, వినోదానికి సినిమా హాల్, గ్రంథాలయం, గుడి, బడి ఇలాంటివి ఇంకా ఏవేవో చెప్పాడులే! వెళ్లాలంటే యజమాని అనుమతి లేకుండా సెక్యూరిటీ టీం లోపలకి పంపించరు" "ఇవన్నీ ఒక్కడికే?" అమాయకంగా అడిగాడు కృష్ణమూర్తి.

"అక్కడుండే వేయి కుటుంబాల కోసం. అందులో మావా డిదొకటి. అలా కలిసి జీవించడంలో ఆనందమే వేరు" "మన ఊరికంటే పెద్దదన్నమాట, చెపుతుంటేనే చూడాలనిపిస్తోంది" "దానికేం బావా! వెళ్దాంలే"ఆ మాటకే వెళ్లినంత ఆనందపడిపోయాడు కృష్ణమూర్తి. సూర్యుడు పడమటి దిక్కులోకి వెళ్లిపోవడంతో పనులు ఆపి, కోసిన ధాన్యం మీద నల్లటి టార్పాలిన్లు కప్పి ఇళ్లకు వెళ్లిపోయారు. పది ఫ్లాట్స్ ఉండే అపార్ట్‌మెంట్‌లోంచి పదివందల ఫ్లాట్స్ ఉండే గేటెడ్ కమ్యూనిటీలోకి వెళ్తుంటే.. గుడిసెలోంచి రాజమందిరంలోకి వెళ్తున్న ఫీలింగ్. వచ్చిన వాళ్లందరినీ గేటు దగ్గర ఆపి, విచారించి మరీ లోపలికి పంపించే సెక్యూరిటీ. వచ్చేపోయే వాహనాలకు ప్రత్యేకంగా తెరుచుకునే గేట్లు. ఏ కారు ఎక్కడ పార్కింగ్ చేయాలో నెంబర్‌తోసహా చూపించే బోర్డ్స్. ఒకవైపు నుంచి లోపలికి వెళితే మరోవైపు నుంచి బైటికి రావాలి. ఈ ఏర్పాట్లు పురుషోత్తానికి బాగా నచ్చాయి. ఇంటిలోకి వెళ్లే ముందే తల్లిదండ్రులకి అక్కడున్న సౌకర్యాలు, పరిసరాలన్నీ చూపించాడు శివ. అక్కడ మార్నింగ్ వాక్ కోసం వేసిన మార్గం చూస్తే టన్నులకొద్దీ బద్ధకం ఉన్న వాళ్లకైనా నడవాలనిపిస్తుంది. ఇంట్లోకి అడుగుపెడితే విశాలమైన హాల్. స్త్రీజారిపోయే టైల్స్ ఫ్లోరింగ్, స్లయిడింగ్ డోర్స్, ఇంట్లో వస్తువు ఏదీ కనిపించకుండా లోపలే దాచుకునే ఎత్తయిన కప్‌బోర్డ్స్. ఇద్దరికీ ఇల్లు బాగా నచ్చేసింది. "శివా! ఇల్లు, చుట్టుపక్కల వాతావరణం చాలా బాగుందిరా. ఇంతమంది జనమే మన బలం. ఈ జనంతో కలిస్తే అద్భుతాలు సృష్టించచ్చు. మంచి పని చేశావురా. చాలా ఆనందంగా ఉంది" అని అక్కున చేర్చుకున్నాడు. తెల్లారకముందే పాల పాకెట్స్, పేపర్.. రెండూ గుమ్మం ముందు వచ్చి వాలాయి. స్విగ్గీ, జొమాటో, బిగ్ బాస్కెట్ లాంటి డెలివరీ వాళ్ల సందడి గట్టిగా ఉంది. బాల్కనీలో కూర్చుని మంద్రంగా గుడి నుంచి వచ్చే పాటలు వింటూ, స్కూల్‌కి వెళ్లే పిల్లల కోసం వచ్చే బస్సులు, వ్యానులు. మార్నింగ్ వాక్ చేసే పెద్దలు, పరుగులు తీసే యువకులని చూస్తూ నాలుగు రోజులు బాగానే కాలక్షేపం అయింది. కృష్ణమూర్తి ఊరి నుంచి ఫోన్‌చేసి.. ధాన్యం బస్తాలు కాటాకి వేసేశామని, షావుకారు మొత్తం పైకం ఖాతాలో వేస్తానన్నాడని చెప్పాడు. దాంతో కాస్త ఊపిరి పీల్చుకున్నాడు పురుషోత్తం. క్రమేపి పురుషోత్తానికి అక్కడ జీవనశైలి అర్థమౌతోంది. ఇంతమంది ఉన్నచోట రోజువారీ పనుల్లో ఉరుకులు, పరుగులు తప్ప ఉత్సాహం లేదు. పలకరింపులు లేవు. అందరూ.. 'నన్ను ముట్టుకోకు నామాల కాకి'లా ఉన్నారు.

ఆ రోజు రాత్రి కొడుకుని పిలిచి.. "శివా! ఎదురు గుమ్మంలో ఉండేదెవరు?" అని అడిగాడు. వాళ్లెవరూ పరిచయంలేదని చెప్పాడు శివ. "పోనీ పక్క ఫ్లాట్స్ వాళ్లు తెలుసా?""ముస్లింలో, క్రిస్టియన్లో అనుకుంటా" "నేనడిగింది.. కులం, మతం కాదు. ఇక్కడికి వచ్చి చాలా రోజులైంది. చుట్టుపక్కలవాళ్లు తెలియదంటే ఆశ్చర్యంగా ఉందిరా""నాన్నా! ఒకరి అవసరం మరొకరికి ఉండదు. దానికంటే ముందు అసలు సమయమే ఉండదు. వీకెండ్స్ వాళ్ల ఔటింగ్‌లో వాళు ్లంటారు. మా ప్రోగ్రాంమాది" చాలా తేలికగా చెప్పాడు కొడుకు. పురుషోత్తానికి మతిపోయింది. "మీరంతా కలిసి వినాయకచవితిలాంటి పండుగలు చేసుకోరా?" "చేసుకుంటాం. దాని కోసం కమిటీ ఉంది. వాళ్లు చేస్తారు. చందాలు అడిగితే ఇవ్వాలనుంటే ఇస్తారు. లేకపోతే లేదు. సింపుల్" చిన్న విషయంలా చెప్పాడు. పురుషోత్తానికి అక్కడ బంధాలు, సంబంధాల మీద పూర్తి అవగాహన వచ్చింది. వేల కుటుంబాల మధ్య జీవితం వెన్నెలగా ఉంటుందని భావించిన పురుషోత్తానికి పుస్తకం అట్ట చూసి లోపల పాఠం అంచనా వేయకూడదని అర్థమైంది.

జాతీయ తెలుగు దినపత్రిక
తెహెల్కా
ప్రతి వార్త సంచలనం


# గాంధీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం ప్రారంభించారు.





ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌లో ఉండే వివిధ విభాగాలు, వాటి పనితీరును డాక్టర్లు మంత్రికి వివరించారు.

ఉస్మానియాలో 18 నెలల చిన్నోడిని సక్సెస్‌ఫుల్‌గా లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేసిన ఉస్మానియా గ్యాస్ట్రోఎంట్రాలజీ హెచ్‌వోడీ, డాక్టర్ మధుసూదన్‌ను మంత్రి ఈసందర్భంగా సన్మానించారు.

గాంధీ ఐవీఎఫ్ సెంటర్‌లో ఐవీఎఫ్ చేయించుకుని అక్కడే కవల పిల్లలకు జన్మనిచ్చిన దంపతులను కలిసి వారికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ దంపతులు తమ సంతోషాన్ని మంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వానికి, డాక్టర్లు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

గాంధీ ఐవీఎఫ్ సెంటర్ హెడ్, డాక్టర్ శోభ, ఇతర డాక్టర్లు సిబ్బందిని అభినందించిన మంత్రి, వారిని సన్మానించారు.

అనంతరం గాంధీ మెడికల 68వ బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, విద్యార్థులకు పట్టాలు అందజేశారు.

మంతి స్పీచ్ పాయింట్స్:

ఈ రోజు మీరు డిగ్రీతో పాటు, సమాజానికి సేవ చేయాల్సిన ఒక పవిత్ర బాధ్యతను తీసుకుంటున్నారు. మీ విజయంలో మీ కుటుంబ సభ్యులు, అధ్యాపకుల పాత్ర ఎంతో గొప్పది. అందరికీ నా హృదయపూర్వక అభినందనలు. వైద్య వృత్తి అనేది ఒక ఉద్యోగం కాదు. జీవితాంతం మానవసేవకు అంకితమయ్యే కర్తవ్యము. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ వృత్తి ప్రధాన లక్ష్యం.

నైతికతతో, కరుణతో సేవ చేసే వైద్యుడికి సమాజంలో ఎప్పటికీ గౌరవం ఉంటుంది. మెడికల్ కాలేజ్ అనేది కేవలం భవనం కాదు. జ్ఞానం, నైతిక విలువలు, కరుణ కలిసే స్థలం. ఇక్కడే భవిష్యత్ వైద్యులు తయారవుతారు.

170 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన గాంధీ హాస్పిటల్ రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ప్రాధాన్యం కలిగిన ఆసుపత్రిగా ఎదిగింది. 1851లో చిన్న ఇన్ఫర్మరీగా ప్రారంభమైన ఈ ఆసుపత్రి, ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద టెర్టియరీ కేర్ సెంటర్లలో ఒకటిగా నిలిచింది. డెంగ్యూ, స్వైన్ ఫ్లూ, కోవిడ్ వంటి మహమ్మారుల సమయంలో గాంధీ హాస్పిటల్ ముందుండి సేవలందించింది. కోవిడ్ సమయంలో లక్ష మంది పేషెంట్లకు చికిత్స అందించిన ఘనత గాంధీ సొంతం. 1954లో స్థాపించబడిన గాంధీ మెడికల్ కాలేజ్ గత ఏడు దశాబ్దాలుగా దేశానికి వేలాది మంది వైద్యులను అందించింది.

ఇక్కడ చదివిన మీరు కూడా ఉన్నతస్థాయికి ఎదిగుతారని ఆకాంక్షిస్తున్నా. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి గాంధీ హాస్పిటల్‌ను మరింత బలోపేతం చేస్తున్నాం.

అరుదైన ఓ జబ్బుతో బాధపడుతున్న 18 నెలల చిన్నారికి.. రెండ్రోజుల క్రితమే ఉస్మానియా హాస్పిటల్‌లో సక్సెస్‌ఫుల్‌గా మన డాక్టర్లు లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేశారు.

లక్షల రూపాయలు ఖర్చయ్యే ఈ శస్త్రచికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా చేయించాం.

ఇలాంటి అవయవమార్పిడి వైద్య సేవలను విస్తరించేందుకు గాంధీ హాస్పిటల్‌లో 40 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక స్టేట్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ ఏర్పాటు చేసుకుని, ఈరోజు ప్రారంభించుకున్నాం.

ఇందులో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, 25 పడకలతో 3 ఐసీయూలు, ప్రత్యేక ఐసోలేషన్ వార్డు సదుపాయాలు ఉన్నాయి.

టిమ్స్ సనత్‌నగర్‌లో మరో ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ ఏర్పాటు జరుగుతోంది. రాష్ట్రంలోని ఏడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో ఆర్గాన్ రిట్రీవల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం.

2024లో గాంధీలో ప్రారంభించిన ఐవీఎఫ్ సెంటర్ ద్వారా అనేక మంది దంపతులు సంతానం పొందుతున్నారు. ఇక్కడే ఐవీఎఫ్ చేయించుకున్న దంపతులకు పండంటి కవలలు జన్మించారు. ఇప్పుడే ఆ తల్లిదండ్రులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశాను. వారి సంతోషం చూసి నాకు చాలా సంతృప్తి కలిగింది. గాంధీ, పేట్లబుర్జ్ ఐవీఎఫ్ సెంటర్లు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఎంతో దంపతుల సంతాన కలను నెరవేరుస్తున్నాయి. ఐవీఎఫ్ సేవలను మరిన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు విస్తరిస్తున్నాం. గాంధీ హాస్పిటల్‌లో మదర్ మిల్క్ బ్యాంక్‌ను కూడా ఈరోజు ప్రారంభించుకున్నాం. రోజుకు 30 నుంచి 40 వరకు ప్రసవాలు జరుగుతున్న ఈ ఆసుపత్రిలో, శిశువులకు తల్లి పాలు అందుబాటులో లేకపోయిన సందర్భాల్లో ఈ బ్యాంక్ ఎంతో ఉపయోగపడుతుంది.

అదే విధంగా 10 పడకలతో సబ్‌స్టెన్స్ ఇంటాక్సికేషన్ కేర్ యూనిట్, డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల బారిన పడిన వారికి చికిత్స అందిస్తున్నాం.

మా ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. గత రెండేళ్లలో కొత్తగా 9 మెడికల్ కాలేజీలు, 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారామెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశాం. కాలేజీలు ఏర్పాటు చేయడమంటే.. జీవోలు ఇచ్చి వదిలేయలేదు. ప్రతి కాలేజీలో, ప్రతి హాస్పిటల్‌లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఈ లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్, వర్చువల్ అనాటమీ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నాం. గోషామహల్‌లో 2,000 పడకలతో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టాం. గాంధీ, ఉస్మానియా విద్యార్థుల కోసం 210 కోట్ల రూపాయలతో అత్యాధునిక హాస్టల్ భవనాలు నిర్మిస్తున్నాం.

యూజీ, పీజీ విద్యార్థుల, సీనియర్ రెసిడెంట్ల స్టైఫండ్లు 15 శాతం పెంచాం. గత రెండేళ్లలో పీజీ సీట్లు 1,121 నుంచి 1,266కు పెరిగాయి. మరో 388 సీట్లకు అనుమతి కోసం ప్రతిపాదనలు పంపించాం. ప్రతి మెడికల్ కాలేజీకి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశాం. జిల్లా స్థాయిలో స్పెషాలిటీ సేవలను అందించేందుకు 5 స్టాండ్‌అలోన్ పీజీ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాం. గత రెండేళ్లలో ఆరోగ్యశాఖలో సుమారు 12,700 పోస్టులను భర్తీ చేశాం. మరో 4,200 పోస్టుల భర్తీ

కొత్త ఆసుపత్రులు, ఎన్‌సీడీ క్లినిక్స్, డయాలసిస్ సెంటర్లు, ట్రామా కేర్ యూనిట్లు, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. వైద్య ఖర్చుల కారణంగా ఏ కుటుంబం ఇబ్బందులు పడకూడదు. అందుకే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలను అందిస్తున్నాం.

డాక్టర్లుగా మీ జ్ఞానం రోగాన్ని నయం చేస్తుంది. కానీ, మీరు పేషెంట్ల పట్ల చూపించే కరుణ ఒక మనిషిని పూర్తిగా స్వస్థత పొందేలా చేస్తుంది. లాభం మాత్రమే లక్ష్యంగా కాకుండా, రీజనబుల్ చార్జీలతో నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో మీరు ముందుకు సాగుతారని అకాంక్షిస్తున్నాను.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ, డాక్టర్ బల్మూర్ వెంకట్, హెల్త్ యూనివర్సిటీ వీసీ రమేశ్ రెడ్డి, డీఎంఈ నరేంద్ర కుమార్, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఇందిరా, సూపరింటెండెంట్ వాణి తదితరులు పాల్గొన్నారు

బంగారం ధరలు

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP
Google play | App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,50,670 | 10gms |
| 22 kt | ₹ | 1,38,100 | 10gms |
| SILVER | ₹ | 2,65,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

# ఆర్సీబీ అభిమానుల మండిపాటు!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో గురువారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), గుజరాత్ టైటాన్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య గుజరాత్ టైటాన్స్ జట్టు గెలుపొందగా.. తొలిసారి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ క్యాచ్ పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంలో అంపైర్‌తో విరాట్ కోహ్లీ వాగ్వాదం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఆర్‌సిబి ఇన్నింగ్స్‌లోని 8వ ఓవర్‌లో జరిగింది. అర్షద్ ఖాన్ వేసిన బంతిని రజత్ పాటిదార్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ వైపు కొట్టాడు. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న జాసన్ హోల్డర్, దాన్ని పట్టుకోవడానికి పరుగెత్తి స్లైడ్ చేశాడు. అయితే, హోల్డర్ పట్టుకున్న బంతిని వెంటనే నేలపై తాకింది. ఆన్-ఫీల్డ్ అంపైర్ సాఫ్ట్ సిగ్నల్ నియమం ఇప్పుడు అమలులో లేనప్పటికీ, థర్డ్ అంపైర్ కూడా దానిని 'అవుట్'గా ప్రకటించడం ఇప్పుడు వివాదానికి దారితీసింది. క్రికెట్ లా 33.3 ప్రకారం, ఒక ఫీల్డర్ బంతిపై మాత్రమే కాకుండా తన కదలికలపై కూడా పూర్తి నియంత్రణ కలిగి ఉండాలి. ఫీల్డర్ బంతిని పట్టుకున్న తర్వాత జారుతున్నప్పుడు లేదా కింద పడుతున్నప్పుడు బంతి నేలను తాకితే, అది చట్టబద్ధమైన క్యాచ్‌గా పరిగణించరు. గతంలో యాషెస్ సిరీస్‌లో మిచెల్ స్టార్క్ ఇలాంటి క్యాచ్ పట్టినప్పుడు, దానిని 'నాటౌట్'గా ప్రకటించారు. ఆ సంఘటనను ప్రస్తావించిన ఇర్ఫాన్ పఠాన్, ఆకాష్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లు అంపైర్ నిర్ణయం పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే, టీవీ అంపైర్ భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. క్యాచ్ పట్టిన వెంటనే బంతి తన నియంత్రణలోకి వచ్చిందని, క్యాచ్ పూర్తయిన తర్వాతే స్లైడింగ్ జరిగిందని చెబుతూ జాసన్ హోల్డర్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. దీనికి స్పందిస్తూ రవిచంద్రన్ అశ్విన్, హోల్డర్ చేతులు పెద్దవిగా ఉన్నాయని, బంతి అతని చేతుల్లో పూర్తిగా ఇమిడిపోయిందని అన్నారు. అతని వేళ్ల మధ్య గడ్డి ఉన్నంత మాత్రాన బంతి నేలను తాకినట్లు కాదని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో గెలిచినా.. జేసన్ హోల్డర్‌కు ఇందులో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చినా.. ఐపీఎల్ చరిత్రలో ఇదో మాయని మచ్చగా మిగిలిపోయే అవకాశం ఉంది. అలాగే, ఈ సంఘటనతో ఆర్సీబీ అభిమానులు మనస్తాపం చెందారన్నది కూడా నిజం.

# కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిందించడం సరికాదు




## - వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఆడిన ఎనిమిది మ్యాచుల్లో ఆరు ఓటములతో ప్లేఆఫ్ ఆశలు గల్లంతయ్యే స్థితిలో ఉన్న ఈ టీమ్ ప్రదర్శనపై ఇప్పుడు తీవ్రంగా చర్చ కొనసాగుతోంది. అయితే జట్టు వైఫల్యానికి కేవలం కెప్టెన్ హార్దిక్ పాండ్యాని మాత్రమే బాధ్యుడిని చేయడం సరికాదని వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్ అభిప్రాయపడ్డారు. సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా వంటి స్టార్ ప్లేయర్లు కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ముంబై ఇండియన్స్ ఎదుర్కొంటున్న వరుస ఓటములపై హార్దిక్ పాండ్యా స్పందిస్తూ.. తన వ్యక్తిగత ఫామ్ మెరుగుపడాల్సిన అవసరం ఉందని నిజాయితీగా అంగీకరించాడు. అయితే ఇయాన్ బిషప్ మాట్లాడుతూ.. "జట్టు ఫెయిల్యూర్ లో ఒక్క వ్యక్తిని బాధ్యుడిని చేయడం తప్పు. కెప్టెన్ దగ్గర ఎన్ని ప్లాన్స్ ఉన్నా, ప్లేయర్లు మైదానంలో రాణించకపోతే ఫలితం ఉండదు. హార్దిక్ వ్యూహాలు మార్చుకోవచ్చు, కానీ అతనికి స్టార్ ప్లేయర్ల సపోర్ట్ చాలా అవసరం" అని అన్నారు. సన్ రైజర్స్ తో జరిగిన గత మ్యాచ్ లో 243 పరుగులు చేసి కూడా కాపాడుకోలేకపోవడం ముంబై బౌలింగ్ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ముంబై టీమ్ లో ప్రధాన బలమైన సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా ఈ సీజన్ లో ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. సూర్యకుమార్ 8 మ్యాచుల్లో కేవలం 162 పరుగులు మాత్రమే చేశాడు, అతని సగటు 20కి పడిపోయింది. ఇక బుమ్రా పరిస్థితి మరీ ఘోరం. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అతనికి అత్యంత కష్టతరమైన సీజన్ అని చెప్పొచ్చు. ఆడిన 8 మ్యాచుల్లో అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ప్రపంచ స్థాయి బౌలర్ ఇలాంటి ప్రదర్శన ఇస్తాడని ఎవరూ ఊహించలేదు. టీ20 ప్రపంచకప్ 2026 గెలిచిన తర్వాత బుమ్రా, సూర్య వంటి కీలక ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి దొరకలేదని బిషప్ విశ్లేషించారు. "వరల్డ్ కప్ గెలవడానికి వారు ఎంతో శ్రమించి ఉంటారు. మానసికంగా, శారీరకంగా వారు అలసిపోయి ఉండొచ్చు. నిజానికి బుమ్రా వంటి బౌలర్ కు ఐపీఎల్ కు ముందు తగినంత బ్రేక్ ఇచ్చి ఉంటే బాగుండేది. అప్పుడు అతను కొత్త ఉత్సాహంతో, తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుని బరిలోకి దిగేవాడు" అని బిషప్ అభిప్రాయపడ్డారు. ముంబై ఇండియన్స్ ఇప్పుడు అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన ఆరు మ్యాచుల్లోనూ కచ్చితంగా గెలవాల్సిందే. ఒక్క మ్యాచ్ ఓడినా ఇంటికి వెళ్లడం ఖాయం. ఈ పరిస్థితిలో కేవలం హార్దిక్ పాండ్యా వైపు చూడకుండా, జట్టులోని ప్రతి ఆటగాడు బాధ్యత తీసుకుని రాణించాల్సిన సమయం ఆసన్నమైంది. పోలార్డ్, జయవర్ధనే వంటి దిగ్గజాలు కూడా ఇదే విషయాన్ని నొక్కి చెప్పారు.

# సన్‌రైజర్స్‌లోకి అంబరీష్ ఎంట్రీ

ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తడాఖా చూపుతోంది. భారీ విజయాలతో దూసుకెళ్తోంది. వరుసగా అయిదు విజయాలను తన ఖాతలో వేసుకుంది. మొన్నటికి మొన్న ముంబై ఇండియన్స్ ను వాళ్ల సొంత గడ్డ వాంఖెడే స్టేడియంలో చితగ్గొట్టడం అదరహో అనిపించుకుంది. ఈ మ్యాచ్ లో ఓడిన దెబ్బకు ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగుకు చేరింది. ప్లేఆఫ్స్ పై దాదాపుగా ఆశలు వదులుకున్నట్టయింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్ లు ఆడిన సన్ రైజర్స్ ఆరింట్లో నెగ్గింది. మూడింట పరాజయాన్ని చవి చూసింది. మొత్తం 12 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంకా అయిదు మ్యాచ్ లు ఆడాల్సి ఉందీ జట్టుకు ఇందులో ఇంకో మూడు గెలిస్తే నేరుగా ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది పాట్ కమ్మిన్స్ సేన. ఈ పరిస్థితుల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది.

# వైభవ్ విధ్వంసం చూసి జడుసుకున్న కేఎల్ రాహుల్



ఐపీఎల్ 2026 సీజన్ అనేక సంచలనాలకు వేదికవుతోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈ బుడతడి ఆటతీరు చూసి టీమిండియా స్టార్ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్ సైతం షాక్ అయ్యారు. తాను కలలో కూడా ఊహించని అద్భుతమిది అంటూ సూర్యవంశీ టాలెంట్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగబోయే 43వ మ్యాచ్‌కు ముందు కేఎల్ రాహుల్ స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వైభవ్ సూర్యవంశీ ప్రపంచ క్రికెట్‌లో విధ్వంసం సృష్టిస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లో రెండు సెంచరీలు బాదడం అనేది అసాధారణం. నేను ఆ వయసులో ఉన్నప్పుడు కనీసం ఇలాంటి వాటి గురించి కలలో కూడా ఊహించలేదు" అని రాహుల్ కొనియాడారు. వైభవ్ ఇప్పటివరకు ఈ సీజన్‌లో 400 పరుగులు చేయడమే కాకుండా, అత్యధికంగా 37 సిక్సర్లు బాది అందరి దృష్టిని ఆకర్షించాడు. భారతదేశంలో పుట్టుకొస్తున్న యంగ్ టాలెంట్ గురించి రాహుల్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో మన దగ్గర సిక్సర్లు కొట్టే ప్లేయర్లు లేరని ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ బ్యాటింగ్ చూసి భయపడేవాళ్లమని, కానీ ఇప్పుడు ఐపీఎల్ వల్ల ఆ పరిస్థితి మారిపోయిందని ఆయన అన్నారు. వైభవ్ సూర్యవంశీతో పాటు చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్న ఆయుష్ మ్హాత్రే కూడా అద్భుతంగా రాణిస్తున్నాడని రాహుల్ పేర్కొన్నారు. ఈ కుర్రాళ్ళు భయం లేకుండా ఆడుతూ టీ20 క్రికెట్ ఆడే తీరునే మార్చేస్తున్నారని అభినందించారు. తన వ్యక్తిగత లక్ష్యాల గురించి స్పందిస్తూ రాహుల్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. తనకు వ్యక్తిగత రికార్డుల కంటే ట్రోఫీలు గెలవడమే ముఖ్యమని చెప్పారు. "నాకు పర్సనల్ మైల్‌స్టోన్స్ కంటే ఎంఎస్ ధోనీ గెలిచిన ఐదు ఐపీఎల్ ట్రోఫీల రికార్డును సమం చేయాలని ఉంది. క్రికెట్ అనేది ఒక టీమ్ గేమ్. సక్సెస్‌ఫుల్ టీమ్‌లో భాగం కావడమే నా లక్ష్యం" అని రాహుల్ స్పష్టం చేశారు. కేవలం రన్ మిషన్ లాగా మారడం కాకుండా, ఒక లీడర్‌గా తన జట్టుకు టైటిల్ అందించడమే తన డ్రీమ్ అని ఆయన చెప్పుకొచ్చారు.



## ప్రాణంగా ప్రేమిస్తే మోసం చేశాడు

ఇనయ సుల్తానా

నటి ఇనయ సుల్తానా తన జీవితంలో ఎదురైన తీవ్రమైన ఒడిదుడుకులను, భావోద్వేగ సంఘటనలను ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. బిగ్ బాస్ షోకు వెళ్లే ముందు కుటుంబ సభ్యులు, బంధువులు తనను పూర్తిగా దూరం పెట్టారని, ఇంటికి కూడా రానివ్వలేదని ఆమె పేర్కొన్నారు. ఆ సమయంలో తాను ఒంటరిగా, స్వతంత్రంగా జీవించానని తెలిపారు. బిగ్ బాస్ తర్వాత కుటుంబం, ముఖ్యంగా తల్లి, ఒక సోదరుడు 11వ వారం ఫ్యామిలీ వీక్లో ఆమెను కలవడానికి వచ్చాక, తిరిగి వారితో సంబంధాలు మెరుగుపడ్డాయని చెప్పారు. అయినప్పటికీ, ఇప్పటికీ తాను ఒంటరిగానే నివసిస్తున్నానని, తల్లి అప్పుడప్పుడు వచ్చి కొంతకాలం తనతో ఉండి వెళ్తారని ఇనయ తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా జీవితం తనకు మంచి కంటే చెడునే ఎక్కువగా నేర్పిందని, దీని వల్ల తన హృదయం కఠినంగా మారిందని ఇనయ అన్నారు. తనను ఏడిపించే సంఘటనలు ఎదురైనా, తాను బలహీనంగా కనిపించకూడదనే ఉద్దేశంతో కఠినంగా, ధైర్యంగా ఉండేందుకు ప్రయత్నిస్తానని వివరించారు. బిగ్ బాస్ తర్వాత ఒకట్రెండు సంవత్సరాలు మంచి క్రేజ్ లభించిందని, ఆ అవకాశాలను ఉపయోగించుకుంటూ ఈవెంట్‌లు, ఓపెనింగ్‌లలో పాల్గొన్నానని చెప్పారు.అయితే తర్వాత వచ్చిన ప్రేమ వ్యవహారం తన జీవితంలో మరింత డిప్రెషన్‌కు, బాధలకు, ఆత్మహత్య ఆలోచనలకు దారితీసిందని వెల్లడించారు. ఒంటరితనం తనను చాలా వేధించిందని ఇనయ సుల్తానా తీవ్ర భావోద్వేగంతో చెప్పారు. కొన్నిసార్లు తాను చనిపోతే కూడా రెండు రోజుల వరకు ఎవరూ రారేమోనని భావించానని, దీనిని పరీక్షించడానికి రెండు రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉన్నానని తెలిపారు. మూడో రోజున స్నేహితుల నుండి కాల్ వచ్చిందని, ఆ రెండు రోజుల్లో తాను చనిపోయి ఉంటే, తనకంటూ ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేశారు.



## శుభవార్త చెప్పిన టాలీవుడ్ హీరోయిన్

టాలీవుడ్ సెన్సేషనల్ హిట్ 'సామజవరగమన' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన అందాల నటి రెబా మోనికా జాన్ (=వమ్మ వీశీఅఱమ్మ జీశీష్ట్రఅ) తన అభిమానులకు ఒక తీపి కబురు అందించారు. త్వరలోనే తాను తల్లి కాబోతున్నట్లు ఆమె అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తన భర్త జోమాన్ జోసెఫ్‌తో కలిసి దిగిన బేబీ బంప్ ఫోటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. రెబా మోనికా జాన్ షేర్ చేసిన ఈ ఫోటో షూట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.బీచ్ లో తన భర్తతో కలిసి ఎంతో సంతోషంగా ఉన్న ఫోటోలను ఆమె పోస్ట్ చేశారు. "త్వరలోనే మా జీవితంలోకి కొత్త అతిథి రాబోతున్నారు" అనే అర్థం వచ్చేలా క్యాప్షన్ ఇచ్చారు. ఈ వార్త విన్న అభిమానులు, తోటి సినీ సెలబ్రిటీలు ఆమెకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రెబా మోనికా జాన్ మలయాళ చిత్రం 'జాకబింతే స్వర్గరాజ్యం'తో సినీ రంగప్రవేశం చేశారు. తమిళంలో విజయ్ నటించిన 'బిగిల్' సినిమాలో యాసిడ్ బాధితురాలిగా ఆమె చేసిన నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. బీచ్ లో తన భర్తతో కలిసి ఎంతో సంతోషంగా ఉన్న ఫోటోలను ఆమె పోస్ట్ చేశారు. "త్వరలోనే మా జీవితంలోకి కొత్త అతిథి రాబోతున్నారు" అనే అర్థం వచ్చేలా క్యాప్షన్ ఇచ్చారు. ఈ వార్త విన్న అభిమానులు, తోటి సినీ సెలబ్రిటీలు ఆమెకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రెబా మోనికా జాన్ మలయాళ చిత్రం 'జాకబింతే స్వర్గరాజ్యం'తో సినీ రంగప్రవేశం చేశారు. తమిళంలో విజయ్ నటించిన 'బిగిల్' సినిమాలో యాసిడ్ బాధితురాలిగా ఆమె చేసిన నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి.తెలుగులో 'సామజవరగమన' సినిమా ఆమెకు భారీ గుర్తింపు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం ఆమె 'మృత్యుంజయ్', 'మ్యాడ్ స్క్వేర్' వంటి పలు క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తూ బిజీగా ఉన్నారు. రెబా తన లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ జోమాన్ జోసెఫ్‌ను 2022లో వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె 'మృత్యుంజయ్', 'మ్యాడ్ స్క్వేర్' వంటి పలు క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తూ బిజీగా ఉన్నారు. రెబా తన లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ జోమాన్ జోసెఫ్‌ను 2022లో వివాహం చేసుకున్నారు. పెళ్లయిన రెండేళ్ల తర్వాత ఈ జంట ఇప్పుడు తమ మొదటి సంతానం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో కూడా రెబా తన గ్లామర్‌తో నెటిజన్లను ఆకట్టుకుంటున్నారు. ఆమె ఆరోగ్యంగా ఉండాలని, పండంటి బిడ్డకు జన్మనివ్వాలని కోరుకుంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.




## ఓరి దేవుడా.. హీరోగా వీడు దొరికాడేంట్రా బాబూ అనుకున్నా.

తెలుగు సినీ పరిశ్రమలో ఎస్.ఎస్. రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్ అంటే ఒక సంచలనం. వీరిద్దరి కలయికలో వచ్చిన 'స్టూడెంట్ నంబర్ 1', 'సింహాద్రి', 'యమదొంగ' ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన '===' వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించాయి. అయితే, వీరి ప్రయాణం ప్రారంభంలో రాజమౌళి గారికి ఎన్టీఆర్ మీద ఒక రకమైన అపనమ్మకం ఉండేదట. ఈ విషయాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు జక్కన్న. ఒక ఇంటర్వ్యూలో రాజమౌళి మాట్లాడుతూ, తన మొదటి సినిమా 'స్టూడెంట్ నంబర్ 1' ప్రారంభ సమయంలో ఎన్టీఆర్‌ను మొదటిసారి చూసినప్పుడు కలిగిన అనుభూతిని పంచుకున్నారు. డైరెక్టర్ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో ఈ ప్రాజెక్ట్ మొదలవుతున్నప్పుడు, ఎన్టీఆర్‌ను చూసి రాజమౌళి "ఓరి దేవుడా.. వీడు దొరికాడేంట్రా బాబూ" అని మనసులో అనుకున్నారట. అప్పట్లో ఎన్టీఆర్ కాస్త బొద్దుగా ఉండటం, మీసాలు సరిగ్గా రాకపోవడం, ఆయన నడక తీరు చూసి, తన మొదటి సినిమా ఇలాంటి హీరోతోనా అని మొదట్లో అనుకున్నానని.. కానీ తారక్ తన ఆలోచనలు అన్నింటిని తారుమారు చేశారని అన్నారు.సినిమా షూటింగ్ మొదలైన పది రోజుల్లోనే రాజమౌళి అభిప్రాయం పూర్తిగా మారిపోయిందని.. ఎన్టీఆర్ లోని అద్భుతమైన నటన, ఏ విషయాన్నైనా ఇట్టే పట్టేసే నేర్పు, ఆయన డ్యాన్స్ చూసి ఆశ్చర్యపోయానని వెల్లడించారు. ఒక సాధారణ వ్యక్తిగా కనిపించిన ఎన్టీఆర్, కెమెరా ముందుకు వచ్చేసరికి ఒక గొప్ప నటుడిగా మారిపోవడం తనను మంత్రముగ్ధులను చేసిందని అన్నారు. అప్పటి నుండి వీరిద్దరి మధ్య ఒక బలమైన అనుబంధం ఏర్పడిందని తెలిపారు.

## హీరో బెల్లంకొండ శ్రీనివాస్ వివాహం





టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఒక ఇంటివాడు అయ్యాడు. బ్యాచిలర్ లైఫ్ కు బై బై చెబుతూ కావ్యా రెడ్డి అనే అమ్మాయి మెడలో మూడు ముళ్లు వేశాడు. బుధవారం (ఏప్రిల్ 29) తిరుమల శ్రీవారి సన్నిధిలో వీరి వివాహం అట్టహాసంగా జరిగింది. ఇరు కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, సన్నిహితులు ఈ పెళ్లి వేడుకకు హాజరయ్యారు. అలాగే పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కూడా హాజరైన నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ నేపథ్యంలో బెల్లంకొండ శ్రీనివాస్- కావ్యా రెడ్డిల పెళ్లి వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. వీటిని చూసిన నెటిజన్లు కొత్త జంటకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాగా మే 01న హైదరాబాద్‌లో టాలీవుడ్ ప్రముఖుల కోసం రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. కాగా ఈ పెళ్లి వేడుక నేపథ్యంలో అసలు కావ్యా రెడ్డి ఎవరు? బెల్లం కొండ శ్రీనివాస్ తో ఆమె ఎలా పరిచయం? వీరిది ప్రేమ వివాహమా? లేదా పెద్దలు కుదిర్చిన వివాహమా? అన్న అంశాలపై నెటిజన్లు తెగ వెతుకుతున్నారు. ఈ నేపథ్యంలోనే కావ్య గురించి కొన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. అవేంటంటే..బెల్లంకొండ శ్రీనివాస్ ను మనువాడబోయే కావ్యా రెడ్డికి సినిమా ఇండస్ట్రీలో ఎలాంటి సంబంధం లేదు. ఆమె ఒక ప్రముఖ న్యాయవాది కుమార్తె. వీరిద్దరూ గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నారని, ఇరు కుటుంబాల పెద్దలను ఒప్పించి పెళ్లి బంధంలోకి అడుగు పెట్టనున్నారని తెలుస్తోంది. ఇదే క్రమంలో సాయి శ్రీనివాస్, కావ్య రెడ్డిల విషయంలో వారి ఏజ్ గ్యాప్ పై నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 1993లో జన్మించిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వయసు ప్రస్తుతం 33 ఏళ్లు. అయితే కావ్యా రెడ్డి హీరో కంటే సుమారు నాలుగు నుంచి ఐదు ఏళ్లు చిన్నదని సమాచారం. అంటే ఆమె వయస్సు దాదాపు 28 ఏళ్లు ఉండవచ్చని తెలుస్తోంది.

## ఇప్పుడు ఉన్న హీరోలలో అతడు చాలా స్పెషల్.



తెలుగు చిత్రసీమలో నాలుగు దశాబ్దాలుగా హీరోగా, సహాయ నటుడిగా రాణిస్తున్నారు శ్రీకాంత్. ఇప్పటికీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే ఓ ఇంటర్వ్యూలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. తన ప్రస్తుత కెరీర్ దశను ఒక "బోనస్" గా తెలిపారు. "సెకండ్ ఇన్నింగ్స్" లో తాను టెన్షన్లు లేకుండా పనిచేయడాన్ని ఆస్వాదిస్తున్నానని, డబ్బు కంటే ఇదే ముఖ్యమని ఆయన అన్నారు. ఇదివరకు హీరోగా ఉన్నదానికంటే ఇప్పుడు మరింత సంతృప్తిగా ఉన్నానని వెల్లడించారు. తన కుమారుడు రోషన్ కెరీర్ ను పర్యవేక్షిస్తూనే, తాను కూడా విభిన్నమైన కథాంశాలతో హీరోగా సినిమాలు చేయాలనే ఉద్దేశం ఉందని చెప్పారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్ చరణ్ లోనూ ఉన్నాయని అన్నారు. చరణ్ చాలా మెచ్యూర్డ్, ఇంటెలిజెంట్ వ్యక్తి అని, డిగ్నిఫైడ్ గా ఉంటాడని ప్రశంసించారు. ఆర్ఆర్ఆర్ వంటి భారీ విజయం సాధించి, అంతర్జాతీయ స్టార్ గా ఎదిగినా కూడా చరణ్ లో ఎలాంటి గర్వం లేదని, సెట్ లో చాలా సింపుల్ గా ఉంటాడని శ్రీకాంత్ వివరించారు. చిరంజీవి మాదిరిగానే చరణ్ కూడా అందరినీ దగ్గరకు తీసుకుని మాట్లాడుతూ, అన్నయ్య అని పిలుస్తూ ఎంతో గౌరవం ఇస్తాడని తెలిపారు. చరణ్ లోని డీసెంట్ స్వభావం, హుందాతనం తనకు బాగా నచ్చుతాయని చెప్పారు. వయసులో చిన్నవాడైనప్పటికీ, చాలా పరిణతి చెందిన వ్యక్తి అని అన్నారు.

## సర్కార్ షోలో మల్లారెడ్డి సందడి.. సుడిగాలి సుధీర్ పై పంచులు



తెలుగు డిజిటల్ ప్లాట్‌ఫారమ్ 'ఆహా' (ూాష్ట్రు) ఓటీటీలో అత్యంత ప్రజాదరణ పొందిన గేమ్ షోలలో 'సర్కార్' ఒకటి. సుడిగాలి సుధీర్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ షో, తనదైన శైలిలో ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం సీజన్ 6 విజయవంతంగా కొనసాగుతుండగా, తాజాగా 10వ ఎపిసోడ్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ ఎపిసోడ్‌కు గెస్ట్‌లుగా వచ్చిన మాజీ మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా వచ్చారు. సాధారణంగానే మల్లారెడ్డి ఎక్కడ ఉంటే అక్కడ సందడి నెలకొంటుంది. తనదైన మేనరిజంతో, మాటతీరుతో అందరినీ ఆకట్టుకునే ఆయన, ఇప్పుడు సర్కార్ వేదికపై సుధీర్‌తో కలిసి చేసిన రచ్చ అంతా లాంటి ఎంటర్టైన్మెంట్ అందించబోతోందని అర్థమవుతోంది. సుధీర్‌ను ఉద్దేశించి మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలు నవ్వులు పూయించాయి. ముఖ్యంగా సుధీర్ పెళ్లి గురించి, ఆయన క్రేజ్ గురించి మల్లారెడ్డి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. కేవలం కామెడీ మాత్రమే కాకుండా, ఈ ఎపిసోడ్‌లో గెస్ట్‌లు భారీ మొత్తంలో నగదు గెలుచుకోవడానికి పోటీ పడ్డారు.ప్రస్తుతం ఈ 10వ ఎపిసోడ్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. వీకెండ్‌లో ఫ్యామిలీతో కలిసి సరదాగా గడపాలనుకునే వారికి ఈ షో ఒక బెస్ట్ ఆప్షన్. తమ ఫేవరెట్ సెలబ్రిటీల అల్లరిని చూడాలనుకునే వారు ఈ ఎపిసోడ్‌ను అస్సలు మిస్ అవ్వకండి.


PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR, EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com